నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక : 180 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 9-10-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది

నాటికాలమందు నవలలు, కథలెల్ల
చదువుచుండెనంట జనులు విధిగ
నేటికాలమందు మేటిగా చరవాణి
వాడబట్టెనంట వసుధ జనులు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

-------------------------


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


# స్థానిక ఎన్నికలకు లైన్ క్లీయర్

- బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టులో వాడి వేడి వాదనలు
- నోటిఫికేషన్ జారీ నిలిపివేయాలని కోరిన పిటిషనర్
- యధావిధిగా నోటిఫికేషన్ ఇచ్చుకోవచ్చన్న హైకోర్టు
- కేసు విచారణ నేడు మధ్యాహ్నం వాయిదా

**2,963 ఎంపీటీసీ, 292 జెడ్పీటిసి స్థానాలకు నామినేషన్లు**

## నేటి నుంచి పల్లెల్లో ఎన్నికల సందడి



**హైదరాబాద్ అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారమే కొనసాగనుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ల కారణంగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇవ్వాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో నేడు యథావిధిగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది.

**నేడు ఉదయం 10:30 గంటలకు నోటిఫికేషన్ విడుదల**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, నేడు ఉదయం 10:30 గంటలకు తొలి విడత ఎంపీటీసీ , జడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది. నోటిఫికేషన్ విడుదలైన వెంటనే నామినేషన్ల స్వీకరణ -మిగతా 2 లో





## ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి

- పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం
- పార్టీ నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్ అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర పార్టీ నేతలు హాజరయ్యారు. ఎన్నికల -మిగతా 2 లో



## జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్


- ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు
- ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు
- తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ

**ముంబై,**
2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు. ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి -మిగతా 2 లో

# ఐ యామ్ సారీ

## అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం


- కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ
- పీసీసీ చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ
- కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన



**హైదరాబాద్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో -మిగతా 2 లో

## భారత్‌తో యుద్ధ ప్రమాదం తొలగిపోలేదు


- అలాంటిది వస్తే ఈసారి మాదే పైచేయి
- పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



**లాహోర్,**
ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్బాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు.పాక్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయలేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే -మిగతా 2 లో

## నేడు బీఆర్ఎస్ చలో బస్ భవన్

- బస్ ఛార్జీల పెంపునకు నిరసన



**హైదరాబాద్**
నగరంలో బస్ ఛార్జీల పెంపును నిరసిస్తూ..ఛలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు గురువారం బస్ భవన్ దగ్గర బీఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టనున్నారు. సిటీలో ఆర్టీసీ ఛార్జీల పెంపును ఖండిస్తూ.. బీఆర్ఎస్ ఆందోళనకు దిగనుంది. ఈ నేపథ్యంలో మెహిదీపట్నం నుంచి బస్ భవన్ వరకు ఆర్టీసీ బస్సులో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఇతర నేతలు ప్రయాణం చేయనున్నారు. బస్ భవన్‌కు చేరుకుని ఆర్టీసీ ఎండీకి -మిగతా 2 లో

## రెండు దగ్గుమందులు నిషేధం

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్ అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రెండు దగ్గ మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్‌ను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది. ఈ రెండు దగ్గ మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించారు. వీటిని గుజరాత్‌కు చెందిన ఫార్మా కంపెనీల ఔషధాలుగా పేర్కొన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 'కోల్డ్‌రిఫ్' అనే దగ్గ మందు వాడడం వల్ల పలువురు చిన్నారులు మృత్యువాత పడ్డట్లు -మిగతా 2 లో

# గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

## ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు

- 2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి
- గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష




**హైదరాబాద్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్థూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని -మిగతా 2 లో

## మయన్మార్‌లో తీవ్ర విషాదం

- బౌద్ధ ఉత్సవంపై బాంబులతో దాడి
- 24 మంది మృత్యువాత..47మందికి తీవ్ర గాయాలు




**న్యూఢిల్లీ,**
: మయన్మార్‌లో విషాదం చోటుచేసుకుంది. బౌద్ధ ఉత్సవంపై పారాగ్లైడర్ బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో 24 మంది మృతి ప్రాణాలు కోల్పోయారు. 47 మంది గాయపడ్డారు. గుమిగూడిన జనంపై రెండు బాంబులు వేయడంతో 24 మంది చనిపోయారని జుంటా వ్యతిరేక పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన స్థానిక అధికారి తెలిపారు. 47 మంది గాయపడ్డారని చెప్పారు. బౌద్ధ మూలాలతో కూడిన జాతీయ సెలవుదినం అయిన థాడింగ్యుట్ పండుగ కోసం సోమవారం సాయంత్రం చాంగ్ యు టౌన్‌షిప్‌లో సుమారు 100 మంది గుమిగూడి ఉండగా ఈ దాడి జరిగింది. థాడింగ్యుట్ పండుగను లైట్ల పండుగ అని కూడా పిలుస్తారు. మయన్మార్ -మిగతా 2 లో




## అమిత్ షా ప్రధానిగా వ్యవహరిస్తున్నారు..

- మోదీ జాగ్రత్తగా ఉండాలి
- బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

# ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి

(మొదటి తరువాయి)



బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే దీనిపై తదుపరి ఆలోచన చేస్తామని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు.

## జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

(మొదటి తరువాయి)

సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్
తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు.
ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోందని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

## భారత్‌తో యుద్ధ ప్రమాదం తొలగిపోలేదు

(మొదటి తరువాయి)

ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు.ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. 'భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అంతేగాక, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సైనికులను ఆదేశించారు. పూర్తి సన్నద్ధంగా ఉండండి. దేవుడు వాంఛిస్తే ఆ అవకాశం త్వరలోనే మనకు వస్తుంది అని భారత జవాన్లకు ఆయన పిలుపునిచ్చారు.

## నేడు బీఆర్ఎస్ చలో బస్ భవన్

(మొదటి తరువాయి)

ఛార్జీల పెంపుపై మెమోరాండం ఇవ్వనున్నారు. ఈ మేరకు బస్ భవన్ ముందు ధర్నా చేపట్టి సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేయనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచిన విషయం తెలిసిందే. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీలు పెంచింది. ఈ మేరకు మొదటి మూడు స్టేజిలకు రూ.5, 4వ స్టేజి నుంచి రూ.10 అదనపు ఛార్జీలు వసూలు చేస్తోంది. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో పెంచిన బస్సు ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

## రెండు దగ్గుమందులు నిషేధం

(మొదటి తరువాయి)

ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 'కోల్డ్ రిఫ్'ను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ఔషధ నియంత్రణ విభాగం డీసీఏ ప్రకటించింది. చిన్నారులలో తీవ్రమైన రోగాల్ని, మరణాలను కలిగిస్తున్న ప్రమాదకర దగ్గు మందులను రాష్ట్ర ప్రభుత్వం నిషేధిస్తూ చర్య తీసుకుంది. రీలైఫ్, రెస్పిఫ్రెష్-టీఆర్ అనే రెండు సిరప్‌లను విక్రయించరాదు అని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పిల్లల భద్రతను ముఖ్యంగా పరిగణించి తీసుకోవడం విశేషం. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కోల్డ్‌రిఫ్ సిరప్ కారణంగా 16 చిన్నారుల మరణాలు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఎడపెడా పిల్లలకు దగ్గు, జలుబు సిరప్‌లు ఇవ్వకూడదని అధికారిక సూచనలు కూడా జారీ అయ్యాయి. కాంచీపురంలో తయారు చేసిన కోల్డ్‌రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తనిఖీలు నిర్వహించింది. ఈ సిరప్‌ను తక్షణం తెలంగాణలో విక్రయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని అన్ని హాస్పిటళ్లు, ఫార్మసీలు ఈ నిషేధాన్ని వెంటనే అమలు చేయాల్సినట్లు సూచించబడింది.

# స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్

(మొదటి తరువాయి)

ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. తొలి విడతలో 292 జడ్పీటీసీలు, 2,963 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

**ఎన్నికల ప్రక్రియకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్!**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9ని సవాల్ చేస్తూ కొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై బుధవారం (అక్టోబర్ 8, 2025) ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు వాడీవేడిగా వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం వలన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించి 67 శాతం అవుతున్నాయని, ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై పూర్తి విచారణ జరిగే వరకు గురువారం విడుదల కానున్న ఎన్నికల నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే, ఎన్నికల ప్రక్రియను




నిలిపివేయడానికి హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు అంగీకరించని ధర్మాసనం, బీసీ రిజర్వేషన్లపై పూర్తి స్థాయి విచారణను నేడు మధ్యాహ్నం 2:15 గంటలకు వాయిదా వేసింది. దీంతో, ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, షెడ్యూల్ ప్రకారమే ప్రక్రియను కొనసాగించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు మార్గం సుగమమైంది.

**ఐదు దశల్లో ఎన్నికల నిర్వహణ...**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం ఐదు దశల్లో జరగనున్నాయి. అక్టోబర్ 9న ప్రారంభమయ్యే ఈ ఎన్నికల ప్రక్రియ నవంబర్ 11న ముగుస్తుంది. తొలుత రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఆ తర్వాత మూడు విడతల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించబడతాయి. సర్పంచ్, వార్డు ఎన్నికలకు అక్టోబర్ 17న నోటిఫికేషన్ విడుదల కానుంది. తొలి విడత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ గురువారం ఉదయం 10:30 గంటల నుంచి ప్రారంభమై, ఈ నెల 11 వరకు కొనసాగనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో, ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనున్నాయి. రిజర్వేషన్ల అంశంపై తుది తీర్పు రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ మాత్రం షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగనుంది.

# ఐ యామ్ సారీ

(మొదటి తరువాయి)

అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్




తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడింద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. జెండా మోసిన తనకు మంత్రిగా అవకాశం ఇచ్చారని... పార్టీ లైన్ దాటే వ్యక్తిని కానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నేను ఆ మాట అనకపోయినా క్షమాపణలు చెబుతున్నా. పత్రికా కథనాలతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే ఆయనకు క్షమాపణలు చెబుతున్నా.
మంత్రి అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదు. కాంగ్రెస్ నేతలమంతా సామాజిక న్యాయం కోసం పని చేస్తాం అని తెలిపారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్.. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నట్లుగా వ్యాఖ్యలు సోషల్‌మీడియా లో రావడం.. వాటిపై లక్ష్మణ్‌కుమార్ ఓ వీడియో విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. తనపై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారని, మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని అందులో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఈ ఇద్దరు మంత్రుల మధ్య ఉన్న విభేదాలు.. ఇప్పుడు బహిర్గతమయ్యాయన్న చర్చ జరిగింది. తాజాగా బుధవారం మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్య నేతల చొరవతో పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య వివాదం ముగిసింది. దీంతో పార్టీలో ఐక్యతను రక్షించేందుకు సంకేతం ఇచ్చారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అడ్లూరి లక్ష్మణ్ ఇబ్బంది పడ్డారు. అందుకే భేషరతుగా క్షమాపణ చెప్పడం జరిగింది. అన్ని విషయాలు కుటుంబ సంబంధ సమస్యలుగా మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ఈ సమస్యను ఇంతటితో ముగించాలనే కోరుతున్నాను అని స్పష్టం చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పని చేయాలని కోరుకుంటున్నాం అని చెప్పారు.

## గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

(మొదటి తరువాయి)

ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

## మయన్మార్‌లో తీవ్ర విషాదం

(మొదటి తరువాయి)

అంతటా కొవ్వొత్తులు, లాంతర్లు. సామూహిక సమావేశాలు నిర్వహిస్తారు. ఈ సమావేశం సైనిక నిర్బంధం, రాబోయే ఎన్నికలను నిరసిస్తూ.. అలాగే ఆంగ్ సాన్ సూకీతో సహా రాజకీయ ఖైదీల విడుదల కోసం కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. 2021 తిరుగుబాటులో సైన్యం అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి మయన్మార్ అంతర్యుద్ధంలో కొట్టుమిట్లాడుతోంది. అప్పటి నుంచి 5,000 మందికి పైగా పౌరులు మరణించారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. అంతర్జాతీయ ఆంక్షల కారణంగా విమానాలు, జెట్ ఇంధన కొరత మధ్య తరచుగా ఆకాశం నుంచి మోర్టార్ తూటాలను జారవిడిచే పారామోటర్ దాడులను సైన్యం ఎక్కువగా ఉపయోగిస్తోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో కూడా చాంగ్ యు టౌన్‌షిప్‌లో కూడా ఇలాంటి దాడులు జరిగినట్లుగా అమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదించింది. ఇక సైన్యం తిరుగుబాటు తర్వాత మొదటిసారిగా డిసెంబర్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి.

## అమిత్ షా ప్రధానిగా వ్యవహరిస్తున్నారు.

- మోదీ జాగ్రత్తగా ఉండాలి: మమతా బెనర్జీ

**కోల్‌కతా**



పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఆమె మండిపడ్డారు. ప్రధాని మాదిరిగా ఆయన వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మోదీ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. వరదలతో అతలాకుతలమైన ఉత్తర బెంగాల్‌లో మమతా బెనర్జీ బుధవారం పర్యటించారు.
ఆ తర్వాత కోల్‌కతా చేరుకున్న ఆమె ఎయిర్‌పోర్ట్ బయట మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా అమిత్ షాను 'యాక్టింగ్ పీఎం' అని అభివర్ణించారు.కాగా, ప్లాసీ యుద్ధంలో నవాబ్ సిరాజ్ ఉద్ దౌలాను మోసం చేసిన 18వ శతాబ్దపు బెంగాల్ సైనిక జనరల్ మీర్ జాఫర్‌తో అమిత్ షాను మమతా బెనర్జీ పోల్చారు. 'ప్రధానిలా ఆయన (అమిత్ షా) పనిచేస్తున్నారు. కానీ ప్రధానమంత్రి (మోదీ)కి అన్నీ తెలుసు. నేను ఇది చెప్పడానికి విచారిస్తున్నా. ఆయన (అమిత్ షా)ను గుడ్డిగా నమ్మవద్దని ప్రధానిని అభ్యర్థిస్తున్నా. ఏదో ఒక రోజు మీర్ జాఫర్ లాగా మీకు వ్యతిరేకంగా ఆయన మారతాడు! జాగ్రత్తగా ఉండండి' అని అన్నారు. ఎన్నికల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) నిర్వహణ పేరుతో అమిత్ షా ప్రభావంతో ఈసీ పనిచేస్తున్నదని మమతా బెనర్జీ ఆరోపించారు.

## 2025 అక్టోబర్ 9, గురువారం తెలుగు పంచాంగం




మాసం- పక్షం
ఆశ్వయుజ మాసం
కృష్ణ పక్షం
తిథి
ద్వితీయ: అక్టోబర్ 8 ఉదయం 5:39 అక్టోబర్ 9 ఉదయం 3:20 వరకు
తృతీయ: అక్టోబర్ 9 ఉదయం 3:20 అక్టోబర్ 10 ఉదయం 1:34 వరకు
నక్షత్రం
అశ్విని: అక్టోబర్ 8 ఉదయం 4:34 అక్టోబర్ 9 ఉదయం 4:20 వరకు
భరణి: అక్టోబర్ 9 ఉదయం 4:20 అక్టోబర్ 10 ఉదయం 4:33 వరకు
సూర్యోదయం / సూర్యాస్తమానం
సూర్యోదయం: ఉదయం 6:10
సూర్యాస్తమానం: సాయంత్రం 5:56
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:36 - 5:22
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:41 - 12:27
అమృతకాలం: రాత్రి 7:20 - 8:58
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 1:32 - 3:01
యమగండం: ఉదయం 6:10 - 7:38
దుర్ముహూర్తం: ఉదయం 10:05- 10:53, మధ్యాహ్నం 2:50 - 3:38
వర్జ్యం: ఉదయం 6:12 - 7:44

## అల్ఫోర్స్ విద్యార్థిని బి. సహస్రకు రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపిక

**కరీంనగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని బి. సహస్ర (8వ తరగతి) ఇటీవల జగిత్యాల జిల్లాలో జరిగిన ఎస్‌జిఎఫ్ టైక్వాండో పోటీల్లో అండర్-17 విభాగంలో ప్రతిభ కనబర్చింది. ఆమె త్వరలో మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం ఇవ్వబోతోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులకు అవకాశాలు కల్పించి, వారిలో దాగిన ప్రతిభను వెలికితీయాలన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా బి. సహస్రకు పుష్పగుచ్ఛం, అర్హత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## అపస్మారక స్థితిలో పడి ఉన్న వృద్ధుడు మృతి

**కరీంనగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో వృద్ధ దంపతులు గజ్జెల శంకరయ్య, లక్ష్మి అపస్మారక స్థితిలో పడి ఉన్నారని సమాచారం. 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, శంకరయ్య ఈ మధ్యాహ్నం మృతి చెందాడు. లక్ష్మి చికిత్స పొందుతోంది. శంకరయ్య మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే మళ్లీ సేవ చేస్తా

## లింగ్యా నాయక్



**మహేశ్వరం, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సభావాత్ లింగ్యా నాయక్ మళ్లీ పోటీ చేస్తున్నారు. "గత 5 సంవత్సరాల్లో గ్రామంలో 3 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ప్రజలు కల్పించారు. మళ్లీ అవకాశం వస్తే ఇంటి టాక్స్ మాఫీ, డ్రైనేజ్, విద్యుత్ సమస్యల పరిష్కారం, ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేస్తా" అని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ బిల్డింగ్, సిసి రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్డు, వాటర్ ఫిల్టర్, బోనాల లైటింగ్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు గతంలో చేపట్టినట్లు పేర్కొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన కుండే వెంకటేష్



**మహేశ్వరం, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కుండే వెంకటేష్‌ను బిజెపి పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును ఆయన మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాముల యాదవ్, మండల్ అధ్యక్షుడు యాదేశ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన మహేందర్ ముదిరాజ్



**మహేశ్వరం, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెద్దపులి నాగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గణపురం మహేందర్ ముదిరాజ్ మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అభ్యర్థిగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు, మండల నాయకులు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాచారం లో కాంగ్రెస్ బాకీ కార్డ్ పంపిణీ..






**యాచారం,అక్టోబర్ 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** : యాచారం మండల కేంద్రంలో బుధవారం మార్నింగ్ వాక్ ద్వారా కాంగ్రెస్ బాకీ కార్డు లను ప్రజలకు అందజేసిన రంగారెడ్డి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ బాకీ కార్డ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగటానికి వచ్చే నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. హామీ ఇచిన అన్ని పథకాలను అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి



కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజులలోనే అమలు చేస్తామని చెప్పిందని, అయితే 700 రోజులు గడిచినా ఇప్పటికీ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యాచారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చా బాషా ,రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థల చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డైరెక్టర్ లు ,బి.ఆర్.ఎస్ పార్టీ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు , బి.ఆర్.ఎస్ పార్టీ మహిళలు యువకులు తదితరులు ఉన్నారు.

# రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు






**అబ్దుల్లాపూర్ మెట్టు. అక్టోబర్ 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఐ పల్లవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఇతర, రైతులకు 50 శాతం రాయితీపై బ్యాటరీ పంపులు, పవర్ పంపులు, రోటో వెటర్లు, వ్యవసాయ పనిముట్లు ఉన్నాయని పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని రైతులు పట్టాదార్ పాస్ బుక్కు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో, ట్రాక్టర్ తో నడిచే పనిముట్లకు ట్రాక్టర్ ఆర్సీలను జతపరిచి సంబంధిత వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని కోరారు. పూర్తి వివరాలకు అబ్దుల్లాపూర్ మెట్ లోని రైతు వేదికను ఆశ్రయించి వ్యవసాయ విస్తరణాధికారి ని సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే వ్యవసాయ మండల అధికారి. ఫోన్ నెంబర్: 8977753709. వ్యవసాయ విస్తరణ అధికారి ఫోన్ నెంబర్:635920181 మండల సంబంధించిన రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జరిగింది

## ఈవీఎం గోదాంను పరిశీలించిన డిఆర్ఓ బి. వెంకటేశ్వర్లు



**కరీంనగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి బి. వెంకటేశ్వర్లు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివిప్యాట్ గోదాంలను తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నామని ఆయన తెలిపారు. ఈవీఎంల భద్రత, రక్షణకు సంబంధించిన ఏర్పాట్లను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు తీరును పరిశీలించారు. పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవీఎం గదులు, వివిప్యాట్ గదుల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సీపీఐఎం పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిధి బర్కత్ ఆలీ, టీడీపీ పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బీఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య, ఎన్నికల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమలుపై హైకోర్టులో పిటిషన్ వేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి



**షాద్‌నగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో నెం.9ను అమలు చేయాలని కోరుతూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌తో కలిసి పిటిషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే శంకర్, "బలహీన వర్గాల రాజకీయ అభ్యున్నతికి ఈ రిజర్వేషన్లు అవసరం" అని న్యాయస్థానాన్ని కోరారు. ఇదిలా ఉండగా, సుప్రీంకోర్టు ఇటీవల 42% రిజర్వేషన్ల అంశాన్ని ముందుగా హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే శంకర్ పిటిషన్ సంచలనంగా మారింది. కార్యక్రమంలో జాజుల శ్రీనివాస్ గౌడ్, మెట్టు సాయి తదితరులు పాల్గొన్నారు.

# “ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ అమలే కాంగ్రెస్ ఘనత”: జైపాల్ యాదవ్



**ఆమనగల్లు, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
“ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ మాత్రమే అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకి ‘ఘనత’గా మిగిలింది” అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

మండల అధ్యక్షుడు పోనుగోటి అర్జున్ రావు, పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జైపాల్ యాదవ్, రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ**
“బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి మోసం చేశారు. బీసీ డిక్లరేషన్, ఉప ప్రణాళికకు అన్నీ మాటలే.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఒక్క పైసా కేటాయించలేదు. బడాబాబుల భూములు కాపాడేందుకే ట్రిపుల్‌ఆర్ ఆలైన్మెంట్ మార్పు చేశారు. రైతులకు ఇచ్చే రుణమాఫీ, మహిళలకు హామీ ఇచ్చిన నగదు, విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్మెంట్ అన్నీ బాకీగా ఉన్నాయి” అని విమర్శించారు. మహేశ్వరం మెడికల్ కాలేజ్ నిర్మాణం నిలిపివేయడం, ఫార్మసిటీ రోడ్డు పనులు నిలిచిపోవడం, మంత్రివర్గంలో సహచర మంత్రులకు గౌరవం లేకపోవడయఅన్నీ కాంగ్రెస్ పాలనలో అసమర్థతకు నిదర్శనాలు” అని ఆయన పేర్కొన్నారు. “రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారు. బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మాస్త్రంగా మారతాయి” అని జైపాల్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్, మాజీ జడ్పీటీసీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహా రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్దండ పోలీస్ స్టేషన్ ముందు బిజెపి నాయకుల ధర్నా



**వెల్దండ, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పెద్దాపూర్ గ్రామంలో దసరా సందర్భంగా దుర్గామాత మండపం వద్ద ఫ్లెక్సీ తొలగింపు వివాదం వెల్దండ పోలీస్ స్టేషన్ వరకు చేరింది.
ఈ నేపథ్యంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు గజ్జె హరిప్రసాద్ గౌడ్‌పై కాంగ్రెస్ నేత ఫిర్యాదు చేశారు. పోలీసులు అతన్ని స్టేషన్‌కు పిలిచి చితకబాదారని ఆరోపిస్తూ బిజెపి నాయకులు స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న జాతీయ మాజీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి స్టేషన్‌కు వచ్చి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బిజెపి నాయకులు ధర్నా విరమించారు.

## కోమటికుంటలో బీజేపీ జెండా దిమ్మె భూమి పూజ



**లింగాల, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
లింగాల మండలంలోని కోమటికుంట గ్రామంలో బీజేపీ జెండా దిమ్మె భూమి పూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గువ్వా నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని, పార్టీ శక్తి కేంద్రాన్ని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. “గ్రామ గ్రామాన బీజేపీ జెండా రెపరెపలాడాలి” అని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో టౌన్ సెక్రెటరీ బయ్యు రాజు, మండల జనరల్ సెక్రెటరీ సైదులు, టప్పు స్వామి, టప్పు బాలపీరు, వెంకటయ్య, రాములు, సత్యం, టప్పు చిన్న శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## “మహేశ్వరం మెడికల్ కాలేజ్ ఎక్కడ?”

మాజీ మంత్రి సబిత



**కందుకూర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మీరఖాన్పేట్ గ్రామంలో “గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డు” కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ “ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచినా 420 హామీలలో ఒక్కటీ అమలు కాలేదు. గత ప్రభుత్వ పథకాలదే ప్రజలకు లబ్ధి” అని విమర్శించారు. “బతుకమ్మ చీరలు, దళిత బంధు కార్లు ఇప్పటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. కొత్తగా ఏం చేశారు?” అని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవం సందర్భంగా “మహేశ్వరం మెడికల్ కాలేజ్ ఎక్కడ?” అని సీఎం వైఖరిని నిలదీశారు. “ఫార్మసిటీ రోడ్డు 75% పూర్తయింది. మిగతా 25% ఎందుకు నిర్లక్ష్యం?” అని ఆమె మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన డీజీపీకి శుభాకాంక్షలు తెలిపిన క్యామ్ మల్లేష్



**హైదరాబాద్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీ బత్తుల శివదర్ రెడ్డిని హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ్ మల్లేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించిన రవీందర్ యాదవ్



**విజయవాడ, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శేరిలింగంపల్లి యువ నేత, భారాస రాష్ట్ర నాయకుడు రవీందర్ యాదవ్ మంగళవారం ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మను దర్శించుకున్నారు.
అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రానున్న అన్ని ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ‘జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుంది. కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందింది. తెలంగాణను తేవడమే కాకుండా, అభివృద్ధి చేసి చూపించిన ఘనత ఆయనదే. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్‌దే.
కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని నిలిపివేసింది” అని విమర్శించారు. “బీసీలను మోసం చేసేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తోంది.
రానున్న ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెబుతారు” అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆలయ అధికారులు రవీందర్ యాదవ్‌కు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రోడ్డు వేయకుండా చెత్తతో పూడ్చడం దారుణం: స్థానికుల ఆగ్రహం



**గాజులరామారం, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గాజులరామారం డివిజన్‌లోని రావి నారాయణ రెడ్డి నగర్‌లో నాలా నిర్మాణం కోసం తవ్విన గుంతలను మట్టితో పూడ్చకుండా చెత్తతో నింపడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ‘పాడైన రోడ్డును మట్టితో పూడ్చకుండా, సేకరించిన చెత్తను గుంతల్లో వేసిన ఘనత మున్సిపల్ అధికారులదే” అని వారు విమర్శించారు. ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించగా “మాతో సహకరించండి” అనే సమాధానం ఇచ్చారని స్థానికులు వాపోయారు.“రోడ్డును చూపించి కాంట్రాక్టర్లు బిల్లులు గుంజుతున్నారు. అవినీతిపరులైన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా, చర్యలు తీసుకోవాలి” అని పై స్థాయి అధికారులను డిమాండ్ చేశారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**అల్విన్ కాలనీ, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో 19.80 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**
“నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలపై రాజీ పడకుండా, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకురావాలి.
రోడ్డును సమతలంగా నిర్మించి వర్షపు నీరు నిలిచిపోకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలి” అని సంబంధిత అధికారులకు సూచించారు.కార్యక్రమంలో జి. రవి, గోపి, ఆంజనేయులు, నారాయణ, చిన్న కన్న, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, రాజు తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు: రవి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
“కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు” అని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ ఇండస్ట్రీ ఏరియాలోని నాసెన్స్ ల్యాబ్ కంపెనీలో మీనాక్షి కాంట్రాక్టర్ సర్వీస్ ద్వారా పని చేస్తున్న కార్మికులు రాజ్ కుమార్, నవీన్‌లు అనివార్య కారణాలతో ఉద్యోగం మానేశారు.
అయితే, వారికి రావలసిన 18,000 వేతనం చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలిసి, కార్మికులు బీఆర్‌టీయూ నేత రవిని సంప్రదించారు.వెంటనే స్పందించిన రవి, నాసెన్స్ ల్యాబ్ కంపెనీకి వెళ్లి కాంట్రాక్టర్‌తో పలుమార్లు చర్చించి, ఇద్దరు కార్మికులకు రావలసిన వేతనం పూర్తిగా ఇప్పించారు. “మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు” అని రాజ్ కుమార్, నవీన్‌లు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల మండలంలో పిడుగు పడి వృద్ధ కూలీ మృతి

**మాడుగుల, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాడుగుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో పిడుగు పడి వృద్ధ కూలీ అల్లి బుచ్చయ్య (50) మృతి చెందాడు. ఆయన భార్య అల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, బుచ్చయ్య ఈరోజు సాయంత్రం 4:45 గంటల సమయంలో పని చేసే వద్ద ఆవులకు సొప్ప కోసుకొని వస్తుండగా పిడుగు పడినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మాడుగుల పోలీస్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు.



# “ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు బలమైన శక్తి”

**- కూన శ్రీశైలం గౌడ్**

**మేడ్చల్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** “ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పౌరుల చేతిలో ఉన్న అత్యంత బలమైన ఆయుధం. దానిని తొలగించే ప్రయత్నాలను తిప్పికొట్టాలి” అని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. మేడ్చల్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో జరిగిన ఓటు చోరీ, సంతకాల ప్రచార అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, పీసీసీ కార్యదర్శులు గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు బండి రమేష్, కోలన్ హనుమంత్ రెడ్డి, పీసీసీ సభ్యులు మహిపాల్ రెడ్డి,




భూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్, మల్కాజ్గిరి సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ** “బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేసేందుకు ప్రయత్నిస్తోంది.

ఓటర్ల జాబితాలో అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టాం. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మెషిన్ రీడబుల్ ఓటర్ జాబితాను, ఛాయాచిత్రాలతో కూడిన డ్యూషన్-చేర్పుల జాబితాను బహిరంగంగా విడుదల చేయాలి” అని సూచించారు.కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, చైర్మన్‌లు, ఎస్సి, బీసీ, ఎస్టి, లేబర్ సెల్ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, సేవదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నూతన డి సి పి ని కలిసిన సురక్ష సేవా సంఘం

**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్**




**అబ్దుల్లాపూర్ మెట్టు,అక్టోబర్ 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లోని . ఎల్బీ నగర్ డివిజన్ నూతన డి సి పి గా బాధ్యతలు సేకరించిన డా” బి అనురాధ ఐపీఎస్ ను సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పలు సామాజిక అంశాలు పై డి సి పి మాట్లాడుతూ... ముఖ్యంగా..ఆత్మ హత్యల నివారణ, మత్తు పదార్థాలు కు యువత బానిసవ్వడం వంటి వాటి పై. అవగాహన కల్పించాలని సమాజ పరిరక్షణ లో.. స్వచ్ఛంద సేవా సంస్థల బాధ్యత ఎంతైనా ఉందని సూచించడం జరిగింది.

# ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి

**మాజీ సర్పంచ్ బాలసాని పరశురాముల గౌడ్.**



**ఎలిగేడు, అక్టోబర్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని దూళికట్ట మాజీ సర్పంచ్ బాలసాని పరుశరాములు గౌడ్ అన్నారు. మండలంలోని దూళికట్ట గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నమెంట్లో వివిధ గ్రామాల నుండి 15 జట్లు పాల్గొన్నాయి. బుధవారం ముప్పిరి తోట దూళికట్ట గ్రామాల జట్ల మధ్య ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు ఈ టోర్నమెంట్ లో విజేతగా దూళికట్ట జట్టు, రన్నర్ గా ముప్పిరి తోట జట్టు నిలిచినట్లు తెలిపారు. విజేతగా నిలిచిన జట్టుకు 15 వేల నగదు షీల్డ్, రన్నర్ గా నిలిచిన జట్టుకు 8 వేల రూపాయల నగదు తో పాటు షీల్డ్ కప్పులను బహుమతులుగా ఆయన అందజేశారు. బౌలింగ్, బ్యాటింగ్, ఫీలింగ్ లో మంచి ప్రతి కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్లు ఆవుల ఐలయ్య, ఆవుల చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు గీసా మహేందర్, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ రంగు శ్యామ్ గౌడ్, ఆవుల మనోజ్ ,మిల్కూరి విష్ణు, అంపైర్లు మెరుగు రాజు, మల్లన్న, శ్రీనివాస్, హరీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో ఆటలు ముఖ్యం: లక్ష్మారెడ్డి



**తుక్కుగూడ, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో జరిగిన 12వ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ పోటీలను కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. “పిల్లలు, పెద్దలు మానసికంగా ధృడంగా ఉండాలంటే క్రీడలు అవసరం. చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి” అని ఆయన పేర్కొన్నారు. ప్రతి బడిలో ఆటస్థలం ఉండేలా చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్కేటింగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి: కలెక్టర్



**పెద్దపల్లి, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎన్నికల విధులు నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొన్నారు. నామినేషన్ల స్వీకరణకు మండల కేంద్రాల్లో కౌంటర్లు ఏర్పాటు చేసి, ఎంపిటిసి స్థానాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకపోతే ప్రజాస్వామ్యానికి ప్రమాదమే




**షాద్‌నగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** “నాడు జర్నలిస్టులు గౌరీ లంకేష్, నరేంద్ర దభోల్కర్, గోవింద్ పన్సారే నేడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వరకు ు ప్రశ్నించే వారిపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి” అని ప్రజాసంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ ప్రధాన కూడలిలో జర్నలిస్ట్ మిద్దెల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసిన మతోన్మాద దుండగులను కఠినంగా శిక్షించాలని, న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడాలని డిమాండ్ చేశారు. “ఇది కేవలం న్యాయమూర్తిపై దాడి కాదు, భారత రాజ్యాంగంపై దాడి. ప్రజాస్వామ్యాన్ని చీకట్లో నెట్టేందుకు కొందరు మతతత్వవాదులు కుట్రలు పన్నుతున్నారు. ప్రజలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ఒక్కటై ఖండించాలి” అని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అర్జునప్ప, రవీంద్రనాథ్, ఈశ్వర్, శ్రీను నాయక్, కృష్ణ, కరుణాకర్, టీజీ శ్రీనివాస్, బిజిలి సత్యం, రాములు, చంద్రశేఖర్, తిరుమలయ్య, బాలయ్య, శివరాములు, మందారం నరసింహులు, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్

**కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల అధికారిణి దిశానిర్దేశం**




**హుస్నాబాద్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల అధికారిణి రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు సూచనలు చేశారు. ప్రవర్తన నియమావళి అమలు పకడ్బందీగా ఉండాలని, సెన్సిటివ్ ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలో 15 జడ్పిటిసి, 125 ఎంపిటిసి స్థానాల నోటిఫికేషన్ సిద్ధంగా ఉందని, గురువారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జెడ్పి సీఈఓ రమేష్, డిపిఓ దేవకీదేవి పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

**కలెక్టర్ దీపక్**

**మంచిర్యాల, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలోని రామ్ లక్ష్మణ్ రైస్ మిల్లును కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు. ఈ సందర్భంగా సి.ఎం.ఆర్. లక్ష్యాల పురోగతిని



పరిశీలించారు. మిల్లులకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, అధికారులు, మిల్లు నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# తెలంగాణ డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త కురుమ శివకుమార్



**అబ్దుల్లాపూర్‌మెట్టు, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన బి. శివధర్ రెడ్డిని టీపీసీసీ రాష్ట్ర నాయకుడు, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ కొత్త కురుమ శివకుమార్ మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

**అనంతరం మాట్లాడుతూ**

“ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన వాస్తవ్యుడు బి. శివధర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర డీజీపీగా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను” అని కొత్త కురుమ శివకుమార్ పేర్కొన్నారు.

# ఈనెల 11న జిల్లా స్థాయి చదరంగ ఎంపిక పోటీలు



**ఎలిగేడు, అక్టోబర్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 11 న ఎస్ జి ఎఫ్ పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే చదరంగ క్రీడాకారులు తప్పనిసరిగా అర్హత ఫామ్ తో పాటు తమ సొంత చదరంగా బోర్డును తీసుకొని రావాలని చెప్పారు. అండర్ 14 అండర్ 17 విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల లోపు క్రీడాకారులు రిపోర్టు చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వివరాలకు 9494364360 నంబర్కు సంప్రదించగలరు అని ఆయన తెలిపారు.


# పిడుగు పాటుకి విద్యార్థి మృతి

**యాచారం, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నల్లవెల్లి గ్రామంలో పిడుగు పడిన ఘటనలో 7వ తరగతి విద్యార్థి జోగు మనీష్ (లడ్డు) మంగళవారం మృతి చెందాడు. వర్షం సమయంలో పిడుగు పడటంతో తీవ్ర గాయాలపాలైన మనీష్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



# ఉపకార వేతనాలు రాక ఉక్కిరిబిక్కిరి అవుతున్న విద్యార్థులు

## విద్యకు అండగా మొదలైన పథకం ఇప్పుడు ఆవేదనకు కారణం..!



పేద విద్యార్థులకు ఉన్నత విద్య తలుపులు తెరిచిన ఉపకార వేతనాల పథకం ఇప్పుడు వేలాది మంది విద్యార్థుల కలలను కరిగిస్తోంది.

2008లో అప్పటి ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ఈ పథకం వెనుక ఉన్న ఆలోచన ఎంతో గొప్పది ၊ పేద విద్యార్థులు డబ్బులేక చదువుకు దూరం కావొద్దు.

కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తారుమారైంది.

**స్కాలర్షిప్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూపులు**

రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ విడుదలకై ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికీ సుమారు 8,200 కోట్లకు పైగా స్కాలర్షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి.

ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు కూడా ఇప్పటికీ ఉపకార వేతనాలు అందకపోవడంతో వారి విద్యార్హతలు నిరుపయోగంగా మారుతున్నాయి.

**సర్టిఫికెట్‌ల కోసం కళాశాలల చుట్టూ తిరుగుడు**

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్‌లు విడుదల చేయడాన్ని నిరాకరిస్తున్నాయి.

ఇక ఎంట్రెన్స్ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలన్నా, కొత్త కోర్సులకు అడ్మిషన్ తీసుకోవాలన్నా, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలన్నా ၊

ఆ సర్టిఫికెట్‌లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొంతమంది చదువు పూర్తి చేసినప్పటికీ ఉద్యోగం లేక స్విగ్గీ, జొమాటో డెలివరీ బాయ్స్‌గా పనిచేసే పరిస్థితికి చేరుకున్నారు.

**కలలు కరిగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

ఎన్నికల సమయంలో "విద్యార్థుల పక్షాన ఉంటాం, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేస్తాం" అని హామీ ఇచ్చిన

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడేమో విద్యార్థులను మరచిపోయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యం పేద తల్లిదండ్రుల కలలను ఛిద్రము చేస్తోందని

విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

**ప్రభుత్వ కళాశాలల్లోనూ పూర్తి ఫీజుల ఒత్తిడి**

స్కాలర్షిప్ విడుదలలో ఆలస్యంతో ఇప్పుడు ప్రభుత్వ కళాశాలల్లోనూ పూర్తి ఫీజు చెల్లించాలి అనే ఒత్తిడి విద్యార్థులపై పడుతోంది."ఫీజులు ముందుగా చెల్లిస్తేనే అడ్మిషన్" అని కళాశాల యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి. ఇలా ప్రభుత్వ విద్యా సంస్థలు కూడా ప్రైవేట్ కళాశాలల్లా ప్రవర్తించడం విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది.

**విడుదల లేనట్లయితే ఉద్యమాలే మార్గం**

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని

విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి.

"పేద విద్యార్థుల కష్టాలు చూసి ప్రభుత్వం మేల్కొనకపోతే, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవు," అని ఏబీవీపీ నాయకుడు హరీష్ సాగర్ హెచ్చరించారు.



హరీష్ సాగర్ ఏబీవీపీ నాయకులు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి**

**తిప్పర్తి ,అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బుధవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో లాగే ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు .తిప్పర్తి ధాన్యం కొనుగోలు కేంద్రానికి గత సంవత్సరం 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్న చరిత్ర ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలని, దాన్యంలో తేమ ఎక్కువగా లేకుండా , 17% మించకుండా తీసుకురావాలని, చెత్త,చెదారం, తాలు వంటి వాటితో తీసుకురావద్దని, ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని, ధాన్యం అమ్మిన రైతులకు 72 గంటల్లో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 2 డ్రయ్యర్లను ఏర్పాటు చేయగా, ఒకటి తిప్పర్తిలో మరొకటి మిర్యాలగూడలో ఏర్పాటు



చేయడం జరిగిందని ,రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించి మద్దతు ధర పొందేలా చూడాలని అన్నారు. డ్రయ్యర్స్ పై రైతులకు అవగాహన కల్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ గడచిన వారం రోజుల నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని బుధ,గురు వారం రెండు రోజుల్లో జిల్లాలో 100 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, ధాన్యం తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్నిటిని ముందుగానే పంపించడం జరిగిందని, ప్రభుత్వం గ్రేడ్ -ఏ ధాన్యానికి 2389 /- రూపాయలు, కామన్ వెరైటీకి 2369 /-రూపాయల మద్దతు ధరను ప్రకటించిందని, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వనుందని, ఈ సదుపాయాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. మద్దతు ధర పొందేందుకు రైతులు ప్రభుత్వం ప్రకటించిన 17 పారామీటర్లను పాటించాలని, తేమ 17% మించకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేదీలవారీగా ఒక షెడ్యూల్ ను రూపొందించి రిజిస్టర్లు నిర్వహించాలని, రైతులందరూ సహకరిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయవచ్చని ఆయన తెలిపారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను తెలియజేశారు. కాగా గత సంవత్సరం ఖరీఫ్ లో జిల్లాలో మొత్తం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఈ సంవత్సరం అంతే మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గత ఖరీఫ్లో 2.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయగా, మిల్లర్లు సైతం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అయితే ఈ సంవత్సరం పూర్తిగా 6 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు

**కరీంనగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సత్యనారాయణ తన సొంత ఖర్చుతో 104 మంది విద్యార్థులకు రూ. 40,000 విలువైన క్రీడా దుస్తులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంగా ఈ దుస్తులు అందజేశానని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆయన ఉదారతను ప్రశంసిస్తూ ప్రధానోపాధ్యాయుడు సుగుణాకర్, ఆప్ కమిటీ చైర్‌పర్సన్ ఉమా శ్రీ, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, మండల అధ్యక్షుడు బుర్ర నాగరాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.



# మైనర్ బాలిక హత్య కేసులో ఇద్దరు అరెస్టు

**- డీఎస్పీ శివరామిరెడ్డి**



**నల్లగొండ ,అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నల్లగొండ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మైనర్ బాలిక అత్యాచారం ,హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి తెలిపారు ప్రధాన నిందితులు గడ్డం కృష్ణ 21 సంవత్సరాలు జీకే అన్నారం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అని గత మూడు నెలలుగా మైనర్ బాలికతో ఇంస్టాగ్రామ్ లో పరిచయం తెచ్చుకొని ప్రేమ పేరుతో మాయమాటలతో దగ్గరయ్యాడని A2 నిందితుడు బచ్చలకూరి మధు(19) సహాయంతో బాలికలను గదిలోకి తీసుకువెళ్లి A1 నిందితుడు అత్యాచారం చేయగా బాలిక తీవ్ర రక్తస్రావంతో మరణించగా భయపడ్డాను గడ్డం కృష్ణ రూమ్ కి తాళం వేసి పారిపోయాడని నిందితుల వద్ద నుండి ఒక ఆటో, పల్సర్ బైకు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు టూ టౌన్ సిఐ రాఘవరావు ,వన్టౌన్ సిఐ ఏ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ వైస్ సైదులు బృందం వేగవంతంగా విచారణ జరిపి నిందితులను రిమాండ్ కు తరలించారు మహిళలపై అత్యాచారం చేస్తే నిధులకు కఠిన శిక్షలు పడతాయని, అత్యాచారం యూతుల పై ఎలాంటి ఉపేక్ష ఉండదని తెలిపారు సోషల్ మీడియా వాడకంలో యువతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# హజరత్ లతీఫ్ షా వలి ఉర్సు ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి

**డీఎస్పీ కె. శివరాం రెడ్డి.**




**నల్లగొండ ,అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పంకా నిర్వాహకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి గంధం, పంకాలు తీసుకువెళ్ళే ఊరేగింపులు సవ్యంగా, ప్రశాంతంగా జరగాలని సూచించారు పోలీసు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయబడుతుందని అసాంఘిక కార్యకలాపాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరంచారు ఈ సమావేశంలో వన్ టౌన్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, ఎస్ఐలు, సైదులు, సతీష్,రూరల్ ఎస్సై సైదా బాబు మరియు ఉర్సు కమిటీ పెద్దలు, పంకా నిర్వాహకులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ అశోక్ రెడ్డి



**తిప్పర్తి,అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

తిప్పర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలను నల్గొండ ఆర్టీవో వై అశోక్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య ,పుస్తక పంపిణీ, పదవ తరగతి ,ఇంటర్ విద్యార్థుల అదనపు తరగతుల గురించి సమాచారం అడిగి తెలుసుకున్నారు గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయంలోని పుస్తకాలను పరిశీలించారు, అనంతరం బియ్యం నిల్వ ఉంచే స్టోర్ రూమ్ తనిఖీ చేశారు మధ్యాహ్నం భోజనం కార్మికులతో రోజువారి మెనూ గురించి అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండడని గమనించి సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏ అపర్ణ, స్థానిక తహసిల్దార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్య, ఆరోగ్యం, పోషణ రంగాల పై కలెక్టర్ పమేలా సత్పతి సమగ్ర సమీక్ష

**కరీంనగర్, అక్టోబర్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి బుధవారం నగునూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యా, ఆరోగ్యం, పోషణ రంగాల్లో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలను సమీక్షించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రం, పల్లె దవాఖానను పరిశీలించి, పలు కీలక సూచనలు చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో "బుధవారం బోధన" కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, పదవ తరగతి విద్యార్థులతో ఆంగ్ల పాఠాన్ని చదివించారు. పాఠం చదవడంలో మెళకువలు, సరైన ఉచ్చారణపై దృష్టి పెట్టారు. విద్యార్థులు కష్టతరమైన సబ్జెక్టులను నేర్చుకునేలా బుధవారం బోధనను పకడ్బందీగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఇంగ్లీష్ భాషను సమర్థవంతంగా నేర్చుకోవడానికి ఇది చక్కటి వేదికగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.



తరువాత తరగతి గదులు, వంటగది, విటమిన్ గార్డెన్‌ను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజనం నాణ్యతను సమీక్షించారు. భోజనం చేస్తున్న చిన్నారులతో మమేకమై, భోజనం రుచిగా ఉందా? అన్న ప్రశ్నలతో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, చిన్నారులతో ముచ్చటించారు. హాజరు, నమోదు వివరాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల సంఖ్య తదితర అంశాలను అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించిన భోజనాన్ని పరిశీలించి, హాజరు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగునూర్ "పల్లె దవాఖాన"ను సందర్శించిన కలెక్టర్, ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షల రిజిస్టర్‌ను పరిశీలించారు. "ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య సేవలపై గ్రామస్తులకు అవగాహన కల్పించి, నూరు శాతం మందికి పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి సనా, తహసిల్దార్ శ్రీ రాజేష్, ఎంఈఓ శ్రీ రవీందర్ పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధిపై ఎంపీ కడియం కావ్య సమీక్ష



**వరంగల్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హన్మకొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చారిత్రక ఆలయాల అభివృద్ధిపై వరంగల్ ఎంపీ కడియం కావ్య పురావస్తు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించి, తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. వేయి స్తంభాల ఆలయం, భద్రకాళి ఆలయం, చిల్పూర్, భూపాలపల్లి జిల్లాల్లోని పలు ఆలయాల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

## వరంగల్‌లో బీజేపీ ఎన్నికల సన్నాహక సమావేశం



**వరంగల్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వరంగల్ జిల్లాలో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో సత్యం కన్వెన్షన్‌లో జరిగింది. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి ప్రతి కార్యకర్త కృషి చేసి పార్టీ జెండాను ఎగరేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ శాసనసభ్యులు, మాజీ మేయర్, కోపరేటివ్ బ్యాంకు చైర్మన్, రాష్ట్ర, జిల్లా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిరిసిల్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి రథ మహోత్సవాన్ని ప్రారంభించి, భక్తులతో కలిసి పాల్గొన్నారు.

## వేములవాడ ఆసుపత్రిలో 24 గంటల్లో 20 ఆపరేషన్లు విజయవంతం

### వైద్య బృందాన్ని అభినందించిన ప్రభుత్వ విప్



**వేములవాడ, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో 24 గంటల వ్యవధిలో వరుసగా 20 శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తవడంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వైద్య బృందాన్ని, సిబ్బందిని అభినందించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆధునిక పరికరాలు, వసతులతో ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం అవుతున్నాయని తెలిపారు. వేములవాడ ఆసుపత్రి వైద్యులు చూపిన నిబద్ధత ప్రశంసనీయం అని పేర్కొంటూ, ప్రతి రోగికి సమయానికి చికిత్స అందేలా కృషి చేయాలని సూచించారు. శుభ్రత, రోగి సేవ ధోరణిలో ఆసుపత్రి ఆదర్శంగా నిలవాలన్నారు. వైద్య విభాగం పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్లు విజయవంతంగా పూర్తవడం పట్ల వైద్యులు, సహాయక సిబ్బందికి విప్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం

### నేత్ర, అవయవ, శరీర దాతల కుటుంబాలకు సన్మానం



**గోదావరిఖని, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం ఈ నెల 9న ఉదయం 10 గంటలకు గోదావరిఖని సిమ్స్‌లో జరుగుతుంది. 2008లో గాంధీ జయంతి రోజున కాళోజీ, అశోక్ కుమార్ గార్ల ఆదర్శంతో స్థాపితమైన ఈ సంస్థ, నేత్ర, అవయవ, శరీర, చర్మ దానాన్ని ప్రోత్సహిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇప్పటివరకు 90 అవయవ, 153 శరీర, 1545 నేత్ర దానాలు జరిగాయి. 1600కు పైగా అవగాహన సదస్సులు నిర్వహించి, 60 వేల మందిని దానానికి ప్రేరేపించింది. ఈ కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అవయవ దానంలో దేశంలో అగ్రస్థానంలో నిలిచింది.వార్షికోత్సవ సందర్భంగా 2023-25 మధ్య దానం చేసిన 310 మంది దాతల కుటుంబాలను 12 శరీర, 5 అవయవ, 293 నేత్ర దాతల కుటుంబాలనుఅతిథులచే సత్కరించనున్నారు. ప్రజలు, దాతల కుటుంబాలు, ఫౌండేషన్ మిత్రులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ఐక్యరాజ్యసమితి వేదికపై ఎంపీ వంశీ కృష్ణ గడ్డం

### భారత్ తరపున ప్రతినిధిగా అరుదైన గౌరవం



**పెద్దపల్లి, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఐక్యరాజ్యసమితి సాధారణ సభ (యుఎన్‌జీఏ) సమావేశాల్లో భారత్ తరపున పాల్గొననున్న పార్లమెంటు ప్రతినిధి బృందంలో పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ గడ్డం కూడా భాగమయ్యారు. ఈ బృందానికి పూనమ్ బెన్ మాదమ్, పి.పి. చౌదరి నాయకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ గడ్డం మాట్లాడుతూ, "ఐక్యరాజ్యసమితి వేదికపై భారతదేశం తరపున మాట్లాడే అవకాశం నా జీవితంలో గర్వకారణం. తెలంగాణ నుంచి వెళ్లి, శాంతి, అభివృద్ధి, మానవతా విలువల సందేశాన్ని ప్రపంచానికి చేరవేయడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. ఈ పర్యటనలో భారత ప్రతినిధులు ప్రపంచ శాంతి, సుస్థిర అభివృద్ధి, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలపై చర్చల్లో పాల్గొననున్నారు.

## ఎన్డీఎంఏ సేవలు భేష్:

### కేంద్ర మంత్రి బండి సంజయ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ) సేవలు అద్భుతంగా ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశంసించారు. ఢిల్లీలోని ఎన్డీఎంఏ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. విపత్తుల సమాచారం ప్రజలకు విస్తృతంగా చేరాలంటే 'సచేత్' యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రచారం చేయాలని సూచించారు. రెస్క్యూ సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలురోప్స్, గ్యాస్ కట్టర్స్, జాకెట్లు తక్షణమే అందించాలని అధికారులను కోరారు.తెలంగాణ, పంజాబ్, ఢిల్లీ వరదలు, బాలాసోర్ రైల్వే ప్రమాదం, సిల్క్యారా టన్నెల్ ఘటనల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చూపిన సాహసోపేత సేవలను మంత్రి ప్రశంసించారు. యువతను విపత్తు స్పందనలో భాగస్వామ్యం చేయడంలో ఎన్డీఎంఏ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దిశ మీటింగ్‌లలో ఎన్డీఎంఏ సేవలను భాగంగా చేర్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. "ప్రతి భారతీయుడు – ప్రతి విపత్తుకూ సిద్ధంగా ఉండేలా చైతన్యం కలిగించాలి" అని మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## సుప్రీం న్యాయమూర్తిపై దాడిని ఖండించిన డివైఎఫ్ఐ



**కరీంనగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై కోర్టు ఆవరణలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి డిమాండ్ చేశారు. కొత్తపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శాంతినగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ దాడిని వ్యక్తిగతంగా కాక, భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా పరిగణించాలని పేర్కొన్నారు. మనువాద భావజాలం, సంఘ పరివార్ విధానాలు దేశంలో ద్వేషాన్ని రెచ్చగొడుతున్నాయని విమర్శించారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యవాదులు, హక్కుల కార్యకర్తలు, వామపక్ష సంఘాలు ఈ దాడిని ఖండిస్తూ, న్యాయ వ్యవస్థకు రక్షణ కల్పించేందుకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నగావత్ శ్రీనివాస్, అక్షయ భాస్కర్, శేఖర్, అక్షయ రెడ్డి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ద్వారా విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

**కరీంనగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అంతర్జాతీయ లైన్స్ క్లబ్ వ్యక్తిగత సేవ దినోత్సవం సందర్భంగా రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ సభ్యులు కొత్త యాస్ వాడ ప్రాథమిక పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు. లైన్ లేడీ బొంగోని భాగ్య, లైన్ పరశురాములు దంపతులు 3, 4, 5 తరగతుల విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వి. సంధ్యారాణి పాల్గొన్నారు.



## జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి ప్రజాస్వామ్యంపై ముద్రపడిన మానవతా మచ్చ



**కరీంనగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ, పెద్దపెల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ దాడి భారత న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోతుందని పార్టీ అభిప్రాయపడింది. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత, లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన ఈ దాడిని పార్టీ ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా భావిస్తోంది. దేశంలో దళితులు అత్యున్నత పదవులను అధిష్టిస్తున్నా, ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది. జస్టిస్ బీఆర్ గవాయ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన పార్టీ, ప్రజలందరూ ఈ దాడిని తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చింది. సనాతన ధర్మం ముసుగులో జరుగుతున్న ఇటువంటి అమానవీయ చర్యలను ప్రజలు పోరాటాల ద్వారా ఎదుర్కోవాలని కోరింది.

## వేములవాడ ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బందికి కేంద్రమంత్రి అభినందనలు

**వేములవాడ, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నిబద్ధతతో పని చేస్తున్న వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులకు మరియు సిబ్బందికి కేంద్రమంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 24 గంటల వ్యవధిలో ప్రసవాలు, కంటి, ఎముకల సంబంధిత చికిత్సలతో పాటు మొత్తం 20 ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించడం సాధారణ విషయం కాదని ప్రశంసించారు. ఈ విజయానికి కారణం వైద్యుల నైపుణ్యం, సిబ్బందిలో సమన్వయం, అంకితభావం అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లోనూ నిరంతర సేవలందిస్తూ ప్రజల నమ్మకాన్ని చూరగొంటున్న ఆసుపత్రి సిబ్బంది నిజంగా అభినందనీయులు అని అన్నారు. వేములవాడ ఏరియా ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో ముందుండే సూపరింటెంటెండ్ డాక్టర్ పెంచలయ్యకు, ఆయన నేతృత్వంలోని మొత్తం వైద్య బృందానికి కేంద్రమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## డైలీవేజ్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి బీజేపీ డిమాండ్



**హుస్నాబాద్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో డైలీవేజ్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు నాయకత్వంలో పార్టీ నేతలు సంఘీభావం ప్రకటించారు. 35 ఏళ్లుగా సేవలందిస్తున్న కార్మికులకు టైం స్కేల్, పర్మినెంట్ ఉద్యోగ హోదా, పెండింగ్ వేతనాలు, ప్రమాద భీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానిక మంత్రులు స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేల్పుల నాగార్జున్, గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, బుర్ర రాజు, అనంతస్వామి, వెల్దండి సంతోష్, బోనగిరి రాజేష్, రమేష్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన కరాటే విద్యార్థులు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యోధ గోజుర్యూ కరాటే పోటీలు ఇటీవల చెన్నైలో జరిగాయి. కరాటే విద్యార్థులు పోటీలకు హాజరై గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించారు. అదే విధంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్ మహేష్ నాయక్, ఎస్.ప్రసాద్, ఈ.శివ, పి.వెంకటేష్ గౌడ్, ఆర్.మహేష్, ఎన్.శివ కుమార్, ఎస్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రాల గ్రామంలో బస్టాండ్ లేక ఇబ్బందులు



**కోహెడ, అక్టోబర్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సముద్రాల గ్రామ ప్రజలు బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హుస్నాబాద్, సిద్దిపేట వెళ్లే ప్రయాణికులు ఎండాకాలం, వర్షాకాలంలో రోడ్డుపై నిలబడి బస్సు కోసం వేచి ఉండాల్సి వస్తోంది. వృద్ధులు, మహిళలు, పిల్లలు కూర్చోవడానికి కూడా సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. బస్ స్టాప్ రెండు వైపులా ఏర్పాటు చేయాలని, బాత్రూమ్ సౌకర్యాలు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఏఆర్/విఆర్ టెక్నాలజీతో తరగతి గదుల్లో విద్యా విప్లవం




**కరీంనగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి (హ), గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (విఆర్) సైన్స్ ల్యాబ్‌లను మంజూరు చేశారు. కొత్తపల్లి పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ, ఏఆర్/విఆర్ టెక్నాలజీ విద్యార్థుల అభ్యసన అనుభవాన్ని త్రీడీ ప్రొజెక్షన్‌లు, ఇంటరాక్టివ్ టూల్స్ ద్వారా మరింత లోతుగా, ఆసక్తిగా మార్చుతోందన్నారు. బయాలజీ, చరిత్ర, భౌతికశాస్త్రాల్లో ప్రయోగాలు, ల్యాబ్ అనుకరణలు సులభంగా అవగాహనకు దోహదపడుతున్నాయని తెలిపారు. విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యం, జట్టు కృషి వంటి జీవన నైపుణ్యాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ జయపాల్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో బీజేపీ అభ్యర్థుల సన్నాక సమావేశం



**హుస్నాబాద్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ అధ్యక్షతన ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల సన్నాక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ లక్కిరెడ్డి తిరుమల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అధిక స్థానాలు గెలిచి కమలం జెండా ఎగరాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గ్రామాల అభివృద్ధికి నిధులు అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు, సీజనల్ వ్యాధులు పెరుగుతున్నాయని, సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించి బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో ముందుకు సాగతాయని అన్నారు. "ఢిల్లీ నుంచి బీజేపీ, గల్లీ వరకు బీజేపీ" అనే నినాదంతో ప్రతి గ్రామంలో కమలం వికసించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, బీజేపీ సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హుస్నాబాద్ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన



**హుస్నాబాద్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈడి సెల్ ఆధ్వర్యంలో అక్కన్నపేట మండలంలోని కుందనవానిపల్లి గ్రామాన్ని సందర్శించారు. అగ్రిదూత్ సంస్థ వ్యవస్థాపకులు, రైతులతో ముచ్చటించి కృత్రిమ మేధను ఆధారంగా వ్యవసాయ రంగంలో వినియోగించే సాంకేతికతపై అవగాహన పొందారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు సాధ్యమని తెలిపారు. ఐఐటి ఢిల్లీ పూర్వ విద్యార్థి శాశ్వత రాజ్, మృణాల శ్రీ వాస్తవ యాప్ వినియోగాన్ని ప్రత్యక్షంగా వివరించారు. విద్యార్థులు ఎఫ్‌పీఓ, పాలీహౌస్, బహుళ పంటల విధానం, జీవ ఎరువుల ప్రయోజనాలపై అవగాహన పొందారు. వ్యవసాయ అధికారులు తస్లీమా, కే. శ్రీలత, సమన్వయకర్త డా. బి. నైనా దేవి, అగ్రిదూత్ టీం సభ్యులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### శాంతినగర్, వినాయకనగర్‌లో 105 వాహనాలు స్వాధీనం




**కరీంనగర్, అక్టోబర్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్, వినాయకనగర్ ప్రాంతాల్లో బుధవారం ఉదయం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. అనుమానాస్పదంగా ఉన్న వాహనాలను తనిఖీ చేసి, సరైన ధృవపత్రాలు లేని 105 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 77 బైకులు, 27 ఆటోలు, ఒక ట్రక్ ఉన్నాయి. ఆపరేషన్ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, నేరం జరిగిన వెంటనే స్పందించాల్సిన అవసరాన్ని వివరించారు. సైబర్ మోసాలకు గురైనవారు నేరం జరిగిన గంటలోపల 1930 నంబర్‌కు ఫోన్ చేస్తే, తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై కూడా హెచ్చరికలు జారీ చేశారు. మాదక పదార్థాల వినియోగం, రవాణా, అమ్మకయ%ఖశ్రీశ్రీ% చట్ట ప్రకారం నేరమని స్పష్టం చేశారు. వాటి వలన కలిగే ఆరోగ్యపరమైన, సామాజిక దుష్పరిణామాలపై





ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అడిషనల్ డీసీపీ శ్రీ వెంకటరమణ హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ ఆపరేషన్‌లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, ప్రదీప్, సంజీవ్, సదన్ కుమార్ తదితర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.